# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 121 గుంటూరు, ఆదివారం 11- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349




## నారా భువనేశ్వరికి అరుదైన గౌరవం

**ఇంటర్నెట్ డెస్క్:** భారత డెయిరీ రంగ అభివృద్ధిలో విశిష్ట సేవలకు హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ ఛైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరికి ప్రతిష్ఠాత్మక 'అవుట్ స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డు-2025'ను సౌత్‌జోన్ ప్రదానం చేసింది. డెయిరీ పరిశ్రమ అభివృద్ధిలో ఆమె చూపిన దూరదృష్టి నాయకత్వం, రైతుల సాధికారతకు చేసిన విశేష కృషి, డెయిరీ ఎకోసిస్టంపై ఆమె కల్పించిన సానుకూల ప్రభావాన్ని గుర్తిస్తూ ఈ అవార్డు వరించింది. ఈనెల 9న కేరళలోని కోజికోడ్‌లో కాలికట్ ట్రేడ్ సెంటర్, డాక్టర్ వర్గీస్ కురియన్ నగర్‌లో నిర్వహించిన సదరన్ డెయిరీ అండ్ ఫుడ్ కాన్‌క్లేవ్-2026 ప్రారంభ సమావేశంలో ఆ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి జె.చించు రాణి చేతుల మీదుగా భువనేశ్వరి ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

# అమరావతి అన్‌స్టాపబుల్

## ప్రపంచంలోనే బెస్ట్ సిటీగా తీర్చిదిద్దుతాం



**విజయవాడ, జనవరి 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమరావతి రాజధాని అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి ధీమా వ్యక్తం చేశారు. 'ప్రపంచం మెచ్చే అమరావతిని మళ్లీ నిర్మాణం చేస్తాం.. ఎవరూ ఆపలేరు' అని స్పష్టం చేశారు. అమరావతిని 'ప్రజా రాజధాని'గా పేర్కొంటూ, నదీ పరివాహక ప్రాంతంలోనే నగరాలు అభివృద్ధి చెందుతాయని.. విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖపట్నం, చెన్నై, ఢిల్లీ, లండన్ వంటి నగరాలు నదుల ఒడ్డునే ఉన్నాయని చంద్రబాబు చెప్పారు.కొంతమందికి ఇది అర్థం కాదన్న సీఎం చంద్రబాబు.. అసూయలకు, విమర్శలకు హద్దులు ఉండవని వైసీపీ అధ్యక్షుడు జగన్ మీద పరోక్ష విమర్శలు చేశారు. 'మొన్న ఆపారు.. ఏమయ్యారో మీరే చూశారు' అంటూ గత వైసీపీ ప్రభుత్వంలో అమరావతిని ఆపిన ప్రయత్నాలను ఒక కుట్రగా చంద్రబాబు పేర్కొన్నారు. చరిత్ర తెలియని వారు రాజకీయాల్లో ఉండటం దురదృష్టమని వ్యాఖ్యానించారు.విజన్ డ

**టైమ్‌లైన్:** అమరావతిని దేవతల రాజధాని నుంచి ప్రజా రాజధానిగా మార్చామని, శంకుస్థాపన నాటి నుంచి ఆలయాలు, మసీదులు, చర్చిల నుంచి పవిత్ర మట్టి, జలాలు తెచ్చి పునీతం చేశామని గుర్తుచేశారు. మరో రెండేళ్లలో అమరావతికి రూపు రావడం, విజయవాడ-గుంటూరు-మంగళగిరి-అమరావతి కలిపి దేశంలోనే గ్లోబల్ సిటీగా మార్చడం లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

**స్వర్ణాంధ్ర- వికసిత్ భారత్:** ప్రధాని మోదీ వికసిత్ భారత్ కోసం పని చేస్తుంటే, తన సంకల్పం స్వర్ణాంధ్రప్రదేశ్- 2047 నాటికి ప్రపంచంలో మొదటి స్థానంలో ఏపీ ఉంటుందని ఆయన ధీమా చాటారు. 'ఇది అన్‌స్టాపబుల్.. ఎవరూ అడ్డుకోలేరు' అని చంద్రబాబు ఉద్ఘాటించారు. విజయవాడలో జరుగుతున్న సిద్ధార్థ అకాడమీ విద్యాసంస్థల స్వర్ణోత్సవాల్లో పాల్గొన్న చంద్రబాబు .. అమరావతి, రాష్ట్రాభివృద్ధి గురించి విద్యార్థులకు వివరించారు.

## సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌లో మోదీ...



**అహ్మదాబాద్: జనవరి 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాజ్‌కోట్‌లోని హీరసర్ విమానాశ్రయానికి శనివారంనాడు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి కుంవర్జీ బావలియా, రాజ్‌కోట్ మేయర్ తదితరులు ప్రధాని సాదర స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సోమనాథ్‌కు ప్రధాని బయలుదేరారు. ప్రధాని తన పర్యటనలో ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొనున్నారు. అనంతరం 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ సెలబ్రేషన్స్‌లో పాల్గొంటారు.

సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్

సోమనాథ్ ఆలయంపై 1026లో గజనీ మహ్మద్ దాడి చేసి విధ్వంసం చేశాడు. పలువురు విదేశీ పాలకులు కూడా ఆలయంపై దాడి చేసి దోచుకున్నారు. అప్పట్నుంచి ఆలయ పునరుద్ధరణ పనులతో సోమనాథ్ ఆలయం తన వైభవాన్ని చాటుకుంటూనే ఉంది. అయితే మొదటిసారి జరిగిన దురాగతానికి వెయ్యేళ్లు పూర్తి

2లో



## అయోధ్యలో భద్రతా వైఫల్యం..

### కశ్మీర్ యువకుడి నిర్బంధం..

**అయోధ్య: జనవరి 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అయోధ్య రామాలయం క్లాంప్లెక్స్‌లో భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. కాంప్లెక్స్ ఆవరణలో నమాజ్ చేసేందుకు ప్రయత్నించిన కశ్మీర్ వ్యక్తిని భద్రతా సిబ్బంది శనివారంనాడు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కాంప్లెక్స్ లోని దక్షిణ గోడల ప్రాంతం వద్ద ఉన్న సీతాదేవి వంటగది సమీపంలో ఆ యువకుడు నమాజ్‌కు ప్రయత్నించినట్టు సమాచారం.

కశ్మీరీ సంప్రదాయ దుస్తులు ధరించిన వ్యక్తి గేట్ డీ1 ద్వారా రామాలయంలోకి ప్రవేశించాడు.

2లో

## సజ్జలపై మంత్రి నారాయణ ఫైర్

**అమరావతి, జనవరి 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమరావతిపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిచేసిన వ్యాఖ్యలకు మంత్రి నారాయణ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం నాడు ఉండవల్లిలోని సీఎం క్యాంప్ ఆఫీసు వద్ద మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. వైసీపీ దృష్టిలో రాష్ట్ర రాజధాని ఎక్కడో చెప్పాలన్నారు. అమరావతి రాజధాని అని తమకు పూర్తి క్లారిటీ ఉందని.. వైసీపీ కూడా రాజధానిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రివర్ బెడ్‌కు రివర్ బేసిన్‌కు తేడా తెలియకుండా మాట్లాడారని వ్యాఖ్యలు చేశారు. చాలా నగరాలు రివర్ బేసిన్‌లోనే మహా నగరాలుగా అభివృద్ధి చెందాయని మంత్రి తెలిపారు. రైతులతో మాట్లాడటానికి ఇష్టపడని నాయకులు ఇప్పుడు లేనిపోని ప్రేమ చూపిస్తారని మంత్రి నారాయణ మండిపడ్డారు. గత ప్రభుత్వ నిర్వాకంతోనే అమరావతి పనులు ఆలస్యంగా ప్రారంభమయ్యాయని విమర్శలు గుప్పించారు. అమరావతి నిర్మాణ పనులకు పారదర్శకంగా టెండర్లు పిలిచామని స్పష్టం చేశారు. రాజధానిపై బురద జల్లే ఉద్దేశంతో అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణ సెక్రటేరియట్‌లో కేవలం మంత్రులు, వారి శాఖలు, అధికారులు మాత్రమే ఉండేలా నిర్మించారన్నారు. కానీ అమరావతిలో నిర్మించే సెక్ర

2లో



### వైద్యులు ని స్వార్థంతో

## సమాజానికి అండగా నిలబడాలి:



**కాకినాడ: జనవరి 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ రోజు (శనివారం) కాకినాడలో రంగరాయ మెడికల్ కాలేజ్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని పలు కీలక వ్యాఖ్యలు చేశారు. వైద్యులు ఎంత బిజీగా ఉన్నప్పటికీ, కనీసం నెలలో ఒక్క రోజైనా గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు వెళ్లి నిరుపేదలకు సేవ అందించాలని విద్యార్థులనుద్దేశించి కోరారు. వైద్య వృత్తి కేవలం ఒక ఉద్యోగం కాదని, అది మానవత్వంతో కూడిన దైవ కార్యమని పవన్ అన్నారు. పూర్వ విద్యార్థులు రూ.10.11కోట్లతో నూతన భవనాన్ని నిర్మించడానికి ముందుకు రావడం ఎంతో అభినందించాల్సిన విషయం అన్నారు. ప్రతి కళాశాల పూర్వ విద్యార్థులు ఇలా ఆలోచిస్తే ఏ కళాశాలా ప్రైవేటు పరం కాదని, యువతలో విశాల దృక్పథం రావాలని ఆకాంక్షించారు డిప్యూటీ సీఎం పవన్. విద్యావంతులు కులమతాలకు అతీతంగా సమాజం గురించి ఆలోచించాలని, ఇరుకు మనస్తత్వాలు అభివృద్ధికి ఆకంటంగా మారుతాయని పవన్ కల్యాణ్ అన్నారు. అరకు ప్రాంతంలో సికిల్ సెల్ అనీమియా బాధితుల కోసం దాతల సహకారంతో బ్లడ్ బ్యాంక్ నిర్మిస్తున్నామని వెల్లడించారు.

## కిడ్నీ బాధితుల సంక్షేమానికి

### అండగా కేశినేని ఫౌండేషన్ ముందడుగు..

**ఎన్టీఆర్ జిల్లా, జనవరి 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు సరైన పోషణే అత్యంత కీలకమని టీడీపీ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) వ్యాఖ్యానించారు. ఇవాళ(శనివారం) కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరువూరు నియోజకవర్గంలోని కిడ్నీ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఏ కొండూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో కిడ్నీ బాధితులు, డయాలసిస్ పేషంట్లకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమంలో ఎంపీ శివనాథ్, జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, ఆర్డీఓ మాధురి, కూటమి నేతలు పాల్గొన్నారు.కిడ్నీ వ్యాధిగ్రస్థులకు నెల రోజులకు సరిపోయే విధంగా మరమరాలు, నువ్వుల ఉండలు, అటుకులు, జొన్న పిండితో చేసిన పౌష్టికాహార కిట్స్ పంపిణీ చేశారు. కలెక్టర్ లక్ష్మీషా, ఆర్డీఓ మాధురితో కలిసి ఎంపీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివనాథ్ మాట్లాడారు. పౌష్టికాహారం అందిం చడం ద్వారా

2లో



## బంగ్లాదేశ్‌లో మరో హిందువు హత్య



**ధాకా:** కొంత కాలంగా బంగ్లాదేశ్ లో మైనారిటీలపై జరుగుతున్న దాడుల్లో భాగంగా మరో హిందువు కన్నుమూశాడు. సునమ్‌గంజ్ జిల్లాలో ఓ అల్లరి మూక చేతుల్లో జై మహాపాత్రో అనే హిందువు ప్రాణాలు కోల్పోయాడు. ఈ హత్యోదంతం తీవ్ర కలకలం రేపుతోంది. మీడియా కథనాల ప్రకారం.. సునమ్‌గంజ్ జిల్లాలో జరిగిన భంగాడోహెూర్ గ్రామంలో ఆర్థిక లావాదేవీల అంశాన్ని ఆధారంగా చేసుకొని గురువారం 19 ఏళ్ల జై మహాపాత్రపై అమీరుల్ ఇస్లాం అనే వ్యక్తితోపాటు మరికొంత మంది దాడి చేశారు. ఈ దాడిలో మహాపాత్రో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం.ఈ హత్య వార్త తెలియగానే స్థానిక హిందూ సమాజం, మానవ హక్కుల సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశాయి. ధాకాలోని పలు ప్రాంతాల్లో ఈరోజు (శనివారం) నిరసన ప్రదర్శనలు జరిగాయి. 'జై మహాపాత్రోకు న్యాయం ' కావాలంటూ ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. బంగ్లాదేశ్ విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్య అనంతరం దేశంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. 35 రోజుల్లో 11 మంది హిందువుల చనిపోయినట్లు సమాచారం.

## అపరభగీరథుడు చంద్రబాబు.

**పెనుకొండ(అనంతపురం), జనవరి 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సీఎం చంద్రబాబు అపరభగీరథుడని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. జగన్ అతిపెద్ద దొంగ అని మండిపడ్డారు. పెనుకొండలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ అన్ని వ్యవస్థలను నాశనం చేసి, వేలకోట్లు దోచుకున్న అతిపెద్ద దొంగ అని విమర్శి

2లో



## సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌లో మోదీ...

అవుతున్న సందర్భాన్ని పురస్కరించి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరుతో ఏడాదంతా వివిధ కార్యక్రమాలను తలపెట్టారు. ఈనెల 8 నుంచి 11 వరకూ వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా వేలాది మంది సాధువులు ఈ ఉత్సవాల్లో పాల్గొని ఆలయ ఆవరణలో జరిగే 72 గంటల ఓంకార (నాఎ) ఉచ్ఛరణ కార్యక్రమంలో పాల్గోనున్నారు. సాయంత్రం ఉత్సవాల్లో భాగంగా డ్రోన్ షో, మంత్ర పఠనం ప్రత్యేక ఆకర్షణలు కానున్నారు.

ఆలయ పునరుద్ధరణకు 75 ఏళ్లుసర్దార్ పటేల్ సారథ్యంలో 1951లో ఆలయ పునర్మిర్మాణం జరిగి భక్తుల సందర్శన కోసం తలుపులు తెరుచుకున్నారు. 2026లో 75వ వసంతానికి చేరుకోవడంతో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 'భారతీయ నాగరికత అజేయ సంకల్పం, బలానికి గొప్ప నిదర్శనం సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం. మన ఆధ్యాత్మిక సంప్రదాయానికి శక్తివంతమైన చిహ్నం. సంపూర్ణ విశ్వాసం, ఉత్సుకత, భక్తితో యావద్దేశం స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను జరుపుకొంటోంది' అని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. శౌర్య యాత్ర సోమనాథ్ ఉత్సవాల్లో భాగంగా జనవరి 11వ తేదీ ఉదయం 9.45 గంటలకు జరిగే శౌర్యయాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గోనున్నారు. సోమనాథ్ ఆలయాన్ని శతాబ్దాలుగా కాపాడుకుంటున్న యోధుల సంస్మరణగా ఈ శౌర్యయాత్ర నిర్వహిస్తున్నారు. ధైర్యం, త్యాగం, శౌర్యానికి ప్రతీకలుగా 108 అశ్వాలు ఈ యాత్రలో పాల్గొంటాయి. సాయంత్రం జరిగే ఓంకార మంత్రోచ్ఛరణ కార్యక్రమంలోనూ ప్రధాని పాల్గొంటారు. ఆలయ చరిత్ర, భారతదేశ సమున్నత ఆధ్యాత్మిక విలువలపై జరిగే పబ్లిక్ ప్రోగ్రాంలో ఆయన ప్రసంగిస్తారు.

## సజ్జలపై మంత్రి నారాయణ ఫైర్

టేరియ ట్‌లో మంత్రులు, సిబ్బంది, హెచ్‌వో డీలు, ఇతర కార్పొరేషన్లు అన్నీ ఒకేచోట ఉండేలా నిర్మిస్తున్నామని వివరించారు. ప్రజలకు పాలన దగ్గరగా ఉండే విధంగా అన్ని నిర్మాణాలు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాజధానిపై మాట్లాడే ముందు జగన్ స్టడీ చేసి మాట్లాడాలని మంత్రి నారాయణ హితవుపలికారు.

## కిడ్నీ బాధితుల సంక్షేమానికి అండగా కేశినేని ఫౌండేషన్ ముందడుగు..

చికిత్సకు తోడ్పాటుగా ఉండడం తో పాటూ ఆరోగ్యం మెరుగుపడు తుంద ని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబా లకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెలా పౌష్టికాహారం పంపిణీ చేస్తామని ఎంపీ శివనాథ్ పేర్కొన్నారు.

## అయోధ్యలో భద్రతా వైఫల్యం.. కశ్మీర్ యువకుడి నిర్బంధం..

అతని ని కశ్మీర్‌లోని షోపియాన్ నివాసి అహ్మద్ షేక్‌గా గుర్తించారు. అతన్ని ఆపేందుకు ప్రయత్నించగా ఒక మతానికి చెందిన వ్యక్తుల సపోర్ట్ కోరుతూ నినాదాలు చేసినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం అతన్ని భద్రతా సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. కాగా, ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం ఇంతవరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. రామాలయం ట్రస్టు సైతం వెంటనే స్పందించలేదు.

మరోవైపు.. రామాలయానికి 15 కిలోమీటర్ల లోపు నాన్-వెజిటేరియన్ ఆహారాన్ని సరఫరా చేయరాదంటూ జిల్లా యంత్రాంగం శుక్రవారం నాడు ఒక అధికారిక ప్రకటన జారీచేసింది. అతిథులకు నాన్-వెజిటేరియన్ ఆహారం, ఆల్కహాలిక్ డ్రింకులు సరఫరా చేయరాదని హోటళ్లు, వసతి గృహాలకు హెచ్చరికలు జారీచేసింది. ఆన్‌లైన్ ఆర్డర్ ఇచ్చిన టూరిస్టులకు నాన్‌వెజ్ సరఫరా చేస్తున్నట్టు తమకు సమాచారం అందడంతో రామాలయం, సమీప ప్రాంతాల్లో ఆన్‌లైన్ డెలివరీపై నిషేధం విధించామని అసిస్టెంట్ ఫుడ్ కమిషనర్ మాణిక్ చంద్ర సింగ్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అపరభగీరథుడు చంద్రబాబు.

ంచారు. రాయలసీమకు తీరని ద్రోహం చేసిన ఆయన, దయ్యాలు వేదాలు వల్లించినట్లు కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని అన్నారు. తాడేపల్లిలో ఇంటిని నిర్మించుకుని అమరావతే రాజధాని అని అక్కడి ప్రజలను నమ్మించారని, అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. ఐదేళ్లపాటు రాజధాని లేకుండా పాలించిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. ప్రజాధనాన్ని దోచుకోవడానికి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పేరుతో జగన్ పెద్ద కుట్రకు తెరలేపారని అన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను కాంట్రాక్టు సంస్థకు అప్పగించారని, రూ.900 కోట్లు ఖర్చుచేశారని అన్నారు. ఎత్తిపోతల పథకం పేరుతో రూ.2,745 కోట్ల ప్రజాధనాన్ని వృథ చేశారని మండిపడ్డారు. అక్రమార్జన కోసం రాయలసీమకు, రాష్ట్ర ప్రజలకు జగన్ తీరని ద్రోహం చేశారని అన్నారు. రాయలసీమపై జగన్‌కు నిజమైన ప్రేమ ఉంటే 18 నెలల నుంచి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఇన్నాళ్లు ఎందుకు గుర్తురాలేదని ప్రశ్నించారు. రాజకీయ ఉనికి కోసం తెలంగాణ రాజకీయ పార్టీలు సీఎం చంద్రబాబు పేరును వాడుకుంటున్నాయని, జగన్ తప్పుడు ఆరోపణలతో విషం కక్కుతున్నారని మంత్రి మండిపడ్డారు. రాయలసీమకు తాగు, సాగునీరు అందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనని అన్నారు. ఎన్ని బెదిరింపులకు పాల్పడినా అమరావతిని నిర్మించి తీరుతామని అన్నారు.

## పూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు రగ్గులు దుప్పట్లు పంపిణీ





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ లింగంగుంట్ల గ్రామంలో 40 మంది వృద్ధులకు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ సహకారంతో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి శివప్రసాద్ వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు వృద్ధులు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ కి మరియు శివప్రసాద్ కి ధన్యవాదాలు తెలిపారు

## ఘనంగా పల్లకి సేవా కార్యక్రమం!



**కనిగిరి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి** కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం లో శనివారం శ్రీ నారసింహ స్వామి వారికి భక్తులు పల్లకి సేవాకార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. దేవస్థానం అర్చకులు చోడా వీరభద్రస్వామి పూజలు నిర్వహించి భక్తులుకు తీర్థప్రసాదాలు అందజేశారు. దేవస్థానం కమిటీ వారు భక్తులుకు అల్పాహారం అందించారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు కుందురు తిరుపతి రెడ్డి గారు, కార్యదర్శి కొప్పరపు సత్యాలు, కోశాధికారి ఉప్పాల నరశింహరావు, ఉపాధ్యక్షులు సింగరాజు మాలకొండేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ ఉప్పాల సుబ్బారావు, కమిటీ సభ్యులు ఎస్వీఎల్ నారాయణరావు, కంబాలదిన్నె శ్రీనివాసులుఅబశ్రీశ్రీ, వెంకటప్పారెడ్డి, మల్లికార్జున రావు, పైడిమర్రి ప్రసాదు, కుందురు వెంకటేశ్వరరెడ్డి, మునగా ప్రసాదు, ధూళిపాళ రమణమూర్తి, తాళ్లూరి చంగాలయ్య,అన్నపు రెడ్డి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో కాపాడుకుందాం



**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర 51వ కౌన్సిల్ సమావేశం గుంటూరు ఏసీ కాలేజీ నందు ఈరోజు రేపు జరుగుతున్నవి. ఇవి గుంటూరు జిల్లాలో 32 సంవత్సరాల తర్వాత జరుగుతున్నవి. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున క్రోసూరు అచ్చంపేట మండలాలకు చెందిన ఉపాధ్యాయులు తరలి వెళ్తూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కటికల ప్రకాష్ రావు గారు, రాష్ట్ర కౌన్సిలర్ బి. నరసింహారెడ్డి గారు, క్రోసూరు మండల అధ్యక్షులు ఎం. మోహన్ బాబు గారు, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు గారు, అచ్చంపేట యుటిఎఫ్ అధ్యక్షులు షేక్ అహ్మద్ గారు ప్రధాన కార్యదర్శి పూర్ణచంద్రరావు గారు గౌరవాధ్యక్షులు శౌరివరెడ్డి గారు సీనియర్ నాయకులు ఎస్.కె ఖాజావలి గారు,కే. లక్ష్మణ గారు ,స్వరూప రాణి గారు తోకల రామారావు గారు కుంభ శ్రీనివాసరావు గారు , అనుముల శ్రీనివాస రెడ్డి గారు కాపు నరసింహారావు గారు, ఎడవల్లి శ్రీనివాసరావు గారు, అయ్యప్ప గారు ఈ లక్ష్మీనారాయణ గారు ముస్తఫా గారు గురు బ్రహ్మంగారు కోడూరి కోటేశ్వరరావు గారు దుగ్గీ బాబురావు గారు తులసి సౌజన్య గారు మాధవి లావణ్య గారు ఎస్.కె మస్తాన్వలి గారు గుంటూరు, సత్తెనపల్లి, తెనాలిలో నివాసం ఉంటున్న క్రోసూరు మరియు అచ్చంపేట మండలాలకు చెందిన ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొనుచున్నారు.

## చరిత్రలో నిలిచిపోయేలా ఖమ్మంలో సిపిఐ బహిరంగ సభ

### కార్యకర్తలు తరలి రావాలని సిపిఐ నాయకులు పిలుపు

**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 10 రిపోర్టర్ సి. రాము :** ఖమ్మం బహిరంగ సభ ఈనెల 18న తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో జరిగే శత వార్షికోత్సవాలకు సి.పి.ఐ మరియు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని సి.పి.ఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, నారాయణ, అంకన్న, మండల కార్యదర్శి వెంకట్ రాముడు యాదవ్, పట్టణ అధ్యక్షుడు రంగనాయకులు ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.సి. కుల్లాయప్ప, ప్రేమ్ కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం పెద్దవడుగూరు మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్లో సి.పి.ఐ పార్టీ ఆధ్వర్యంలో జీపు జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే సి.పి.ఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 సంవత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగా ఖమ్మంలో గొప్ప బహిరంగ సభ ఏర్పాటు చేస్తోంది అన్నారు. కావున సిపిఐ పార్టీ అభిమానులు రైతులు, కూలీలు బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు హుస్సేన్ పీరా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి సుధాకర్ గౌడ్,




ఓం నారాయణ, సి. నాగేంద్ర, కిరణ్, దౌల, గఫూర్, మల్లికార్జునయ్య, శేఖర్ రెడ్డి, ఎ. నాగేంద్ర, మాబు, ప్రజా నాట్యమండలి కళాకారులు నాగరాజు నాయక్, వెంకటరాముడు, గిరి, అకులప్ప పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి లెక్క - అడ్డుకున్నవారికి చట్టం సాకు

**జనవరి 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేశవ్యాప్తంగా జనగణనకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఈసారి తొలిసారిగా డిజిటల్ విధానంలో జనగణన జరగనుంది. తొలిదశలో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఇళ్ల వివరాలను సేకరిస్తారు. ఏప్రిల్ 1 నుండి సెప్టెంబర్ 30 వరకు హౌస్ లిస్టింగ్ మరియు గణన పనులు నిర్వహించబడతాయి. రెండో దశలో జనాభా లెక్కలు 2027 ఫిబ్రవరి-మార్చ్ వరకు సేకరించడానికి ఏర్పాట్లు చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ జనగణన కసరత్తు అధికారికంగా ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర, జిల్లా, సబ్-డివిజనల్, సబ్-డిస్ట్రిక్ట్ స్థాయిల్లో ప్రత్యేక కమిటీల నియామకానికి ఉత్తర్వులు జారీ చేసింది. పట్టణాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలోనూ ప్రత్యేక జనగణన కమిటీలను ఏర్పాటు చేస్తారని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కసరత్తును సమర్థవంతంగా, లోపాలు లేకుండా నిర్వహించడమే లక్ష్యం. జనగణన అధికారుల పనిలో అంతరాయం కలిగిస్తే జరిమానా, జైలు శిక్ష కూడా విధిస్తామని ప్రభుత్వం హెచ్చరించింది. ప్రజలు పూర్తి సహకారం చూపి సరైన సమాచారం అందించడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. జనగణన ద్వారా సేకరించబడే డేటా భవిష్యత్తు విధానాల రూపకల్పనలో కీలకంగా ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్థాయిల్లో సమన్వయంతో జనగణన కసరత్తు చేపట్టాలని, ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

## అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించబోయిన చైనా మహిళ.. అడ్డంగా దొరికి



**జనవరి 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** భారత సరిహద్దుల్లో నిఘా వర్గాలు మరోసారి అప్రమత్తం అయ్యాయి. ఎలాంటి అధికారిక పత్రాలు లేకుండా అక్రమ మార్గంలో భారత్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన ఒక చైనీస్ మహిళను సశస్త్ర సీమా బల్ సిబ్బంది పట్టుకున్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లాలో ఇండో-నేపాల్ సరిహద్దు వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది.

కాలిబాట మార్గంలో చొరబాటు యత్నం..

శుక్రవారం మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో నౌటన్వా ప్రాంతంలోని బైరియా బజార్ వద్ద ఈ హైడ్రామా నెలకొంది. సరిహద్దుకు ఆనుకుని ఉన్న కాలిబాట మార్గం ద్వారా ఒక మహిళ

3లో

# మాతృదేవో భవ




**బిక్కవోలు క్రైం కౌంటర్ జనవరి 10** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం కర్రి వెంకట కృష్ణా రెడ్డి తల్లి కాసులమ్మ వర్ధంతి సందర్భంగా ఈ రోజు బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం జరిపి వారి ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా కె అర్ కె ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్గీయ కాసులమ్మ సంతాప సభ నిర్వహించారు. ముందుగా స్వర్గీయ కాసులమ్మ కుటుంబ సభ్యులు ఆమె చిత్రపటం కు పూజాదికాలు నిర్వహించారు. అనంతరం అందరూ శ్రద్ధాంజలి ఘటించి పుష్పం లు సమర్పించారు. అనంతరం సభ లో అందరూ శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుమారుడు వెంకట కృష్ణా రెడ్డి(వి కె టి) కోడలు విమల మనుమడు మణి కంఠ రెడ్డి, వెంకట లక్ష్మి దంపతులు మనుమడు దీనిష్ కార్తీక్, స్వర్గీయ కాసులమ్మ కుమార్తె సబ్బెళ్ల పుష్పవతి స్వర్గీయ కాసులమ్మ ఆత్మ శాంతి కోరుతూ శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ కన్నతల్లి పై ప్రేమతో సోదరుడు వెంకట కృష్ణ నిర్వహించిన అన్నదానం నిరుపేదలకు ఆకలి తీర్చిందని, బ్రతికి ఉన్న తలిదండ్రులనే పట్టించుకోని ఈ రోజులలో తల్లి జ్ఞాపకార్ధం సేవా కార్యక్రమంలు జరుపడం గొప్ప విషయం అని అన్నారు. వెంకట కృష్ణ మాట్లాడుతూ ఇక్కడ తన తల్లి పేరుతో అన్నదానం చెయ్యడం తనకు ఎంతో తృప్తి కలిగించిందని తెలిపారు. ఈ సందర్భంగా అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని కీర్తి శేషులు కాసులమ్మ ఆత్మ శాంతి కోసం ప్రార్ధన చేశారు.

## 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించిన అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ



**క్రైమ్ కౌంటర్ న్యూస్: వరంగల్** తెలంగాణ రాష్ట్రం లోని వరంగల్ రత్న హెూటల్ నందు అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు సమస్త సభ్యుల ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ×ం=ఖీ వారి యొక్క 2026 నూతన సంవత్సర క్యాలెండర్ అబ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ఐహెచ్ఆర్ఎఫ్ సంస్థ నేషనల్ ప్రెసిడెంట్ సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది కొంగర అనిల్ కుమార్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ఐ హెచ్ఆర్ఎఫ్ టీం మెంబెర్స్ సునీత గౌడ్. రాజు. మధుకర్ స్వరూప. రాణి ఇమ్రాన్ , సురేష్ అనిత రాజు మరియు దేవి లాలయ్య మరియు కృష్ణ తదితర సభ్యులు పాల్గొన్నారు

## అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించబోయిన చైనా మహిళ.. అడ్డంగా దొరికి

అనుమానాస్పదంగా భారత్ వైపు వచ్చారు. అయితే అక్కడే పహారా కాస్తున్న ఎస్ఎస్‌బీ జవాన్లు ఈ విషయాన్ని గమనించారు. వెంటనే ఆమెను అడ్డుకుని సాధారణ తనిఖీలు చేపట్టారు. అయితే ఆ తనిఖీల్లో ఆమె వద్ద కనీస గుర్తింపు కార్డులు కానీ, భారత్‌కు రావడానికి కావాల్సిన పాస్‌పోర్ట్, వీసా పత్రాలు కానీ లేవని తేలింది.

ఎవరీ హుజియా జీ?

పత్రాలు ఏమీ లేకపోవడంతో భద్రతా దళాలు ఆమెను అదుపులోకి తీసుకుని నౌటన్వా పోలీసులకు అప్పగించాయి. పోలీసుల ప్రాథమిక విచారణలో ఆమె వద్ద ఒక చిన్న చీటి లభించింది. దాని ఆధారంగా సదరు మహిళ పేరు హుజియా జీ అని.. ఆమె చైనాకు చెందిన పౌరురాలని పోలీసులు గుర్తించారు. అయితే ఆమె చైనాలోని ఏ ప్రాంతానికి చెందినది? ఆమెకు మరెవరైనా సహకరించారా? అనే వివరాలను పోలీసులు ఆరాతీస్తున్నారు.

నేపాల్ మీదుగా భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించడానికి ఆమె ఎందుకు ప్రయత్నించింది? అన్నది ఇప్పుడు మిస్టరీగా మారింది. కేవలం పర్యాటక రంగం కోసం వచ్చిందా? లేక దీని వెనుక గూఢచర్య కోణాలు ఏవైనా ఉ న్నాయా? అన్న కోణంలో నిఘా వర్గాలు లోతుగా దర్యాప్తు చేస్తున్నాయి. ప్రస్తుతం ఆమెపై ఫారిన్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. అదుపులోకి తీసుకుని మరీ దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇండో-నేపాల్ సరిహద్దు సాధారణంగా 'ఓపెన్ బోర్డర్' అయినప్పటికీ.. ఇటీవలి కాలంలో చైనా పౌరుల అక్రమ రాకపోకలు పెరుగుతుండటంతో.. భారత ఏజెన్సీలు గట్టి నిఘాను ఏర్పాటు చేశాయి. తాజాగా చైనాకు చెందిన హుజియా జీ అరెస్టు కావడంతో ఈ ప్రాంతంలో భద్రతను మరింత కఠినతరం చేశారు.

## దివ్యాంగుల పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**కనిగిరి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి** పట్టణంలోని మానసిక దివ్యాంగుల పాఠశాల నందు శనివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ, ఎస్సై లో పాల్గొని పిల్లలకు పలు రకాల ఆహార పదార్థాలు, బిస్కెట్లు, జ్యూస్ లను అందజేశారు. దివ్యాంగుల అభ్యున్నతకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని సిఐ చెప్పారు. వారి అవసరతలు ఏమన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన యాజమాన్యానికి సూచించారు.

## ఆర్యవైశ్య మహాసభగౌర వాధ్యక్షులిగా దేవకి బిందు



**కనిగిరి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి** మహిళా విభాగం కనిగిరి మండల గౌరవాధ్య క్షురాలిగా దేవకి బిందుమాలిని నియమితుల య్యారు. ఈమేరకు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కనమర్లపుడి లక్ష్మీ మోహన్, మండల ప్రెసిడెం ట్ మునగా ఉమాశివలక్ష్మీలు నియామక పత్రం అందచేశారు. అనంతరం దేవకి బిందు మాలినిని వారు ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో సెక్రటరీ తాళ్లూరి అరుణ, జాయింట్ సెక్రటరీ గర్రె శిరీష, వైస్ ప్రెసిడెంట్ చెక్కా హేమలత పాల్గొన్నారు.

## సుప్రీంకు ఈడీ-దీదీ పోరు

**క్రైమ్ కౌంటర్ న్యూస్):** న్యూఢిల్లీ, జనవరి 10: పశ్చిమబెంగాల్ సీఎం మమత, ఈడీ మధ్య పోరు కలకత్తా హైకోర్టులో రసాభాసగా మారిన నేపథ్యంలో ఇరుపక్షాలూ సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. కేసు విచారణను శుక్రవారం హైకోర్టు ఈనెల 14వ తేదీకి వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈడీ శనివారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. బొగ్గు స్కామ్‌పై విచారణలో భాగంగా ఈడీ అధికారులు చేపట్టిన తనిఖీలను, ఆధారాల సేకరణను సీఎం మమత మద్దతుతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అడ్డుకున్నారని ఆ పిటిషన్‌లో ఈడీ ఆరోపించింది. పశ్చిమెబెంగాల్‌లో మరో 4నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికార తృణమూల్ కాంగ్రె?అబశ్రీశ్రీస(టీఎంసీ) పార్టీ ఎన్నికల వ్యూహాల కోసం పనిచేస్తున్న ఐ-ప్యాక్ సంస్థ కార్యాలయం, ఆ సంస్థ డైరెక్టర్ ప్రతీక్ జైన్ ఇంట్లో గురువారం ఈడీ సోదాలు చేపట్టగా, తమ ఎన్నికల వ్యూహాలను చోరీ చేసేందుకే ఈడీ ఈ దాడులు చేపట్టిందని టీఎంసీ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈడీ తీరుకు నిరసనగా మమతా బెనర్జీ భారీ ప్రదర్శన కూడా నిర్వహించారు. సోదాల సందర్భంగా అక్కడ జరిగిన వరుస ఘటనలను ఈడీ తన పిటిషన్‌లో వివరించింది. రాష్ట్ర ప్రభుత్వ చర్యలను 'బలప్రదర్శన'గా ఆక్షేపించింది. ఈ అంశంలో పోలీసులు సహా రాష్ట్ర అధికారులు జోక్యం చేసుకోవడం.. బొగ్గు స్మగ్లింగ్ స్కామ్ దర్యాప్తు సమగ్రతపై రాజీ పడినట్టు స్పష్టమవుతోందని పేర్కొంది. స్వేచ్ఛాయుతంగా, స్వతంత్రంగా దర్యాప్తు జరిపే తమ హక్కును రాష్ట్ర యంత్రాంగం హరించిందని ఆక్షేపించింది. అక్కడ జరిగిన ఘటనలపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని సుప్రీంకోర్టును కోరింది. బొగ్గుస్కామ్‌కు సంబంధించిన రూ.20 కోట్లను హవాలా మార్గాల ద్వారా ఐప్యాక్‌కు మళ్లించినట్టు కీలకమైన ఆధారాలను దర్యాప్తులో గుర్తించామని, అయితే, సోదాల సమయంలో ప్రతీక్ జైన్ ఇంట్లోకి మమత ప్రవేశించి కీలక ఆధారాలను లాక్కెళ్లిపోయారని ఆరోపించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్ఏ) కింద చేపట్టిన సోదాల్లో జోక్యం చేసుకోవద్దని తాము అభ్యర్థించినప్పటికీ మమత పోలీసుల సాయంతో బలవంతంగా కీలకమైన పత్రాలు, డిజిటల్ పరికరాలను లాక్కున్నారని తెలిపింది. అలాగే, ఐదుగురు సాక్షులను 'సమర్థవంతంగా హైజాక్' చేశారని ఈడీ ఆరోపించింది. ఆ పత్రాలు, డిజిటల్ పరికరాలను వారు వినియోగించకుండా, తొలగించకుండా, క్లోనింగ్, మార్పుచేర్పులు చేయకుండా మధ్యంతర ఆదేశాలు జారీ చేయాలని కోరింది.

బెంగాల్ ప్రభుత్వం కెవియెట్ .. మరోవైపు ఈ అంశంలో తమ వాదన వినకుండా ఎటువంటి ఆదేశమూ జారీ చేయవద్దని కోరుతూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం శనివారం సుప్రీంకోర్టులో కెవియెట్ దాఖలు చేసింది. కోల్‌కతాలోని ప్రతీక్ జైన్ నివాసంతోపాటు, నగర శివారులోని మరో కార్యాలయంలో ఈడీ సోదాలు నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ రెండు పోలీసుస్టేషన్లలో మమత శుక్రవారమే ఫిర్యాదులు చేశారు. తమ పార్టీ ఎన్నికల వ్యూహాలకు సంబంధించిన కీలక పత్రాలను చోరీ చేశారని ఆమె ఆరోపించారు. ఆ ఫిర్యాదుల ఆధారంగా కోల్‌కతా, బిధన్‌నగర్ పోలీసుస్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఆ కేసుల్లో దర్యాప్తును పోలీసులు శనివారం ప్రారంభించారు.





**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి**ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. వారి. Govt రిజి:నెశీ. 366/25.ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ సంఘ కాపరి. దైవజనులు.బిషప్:డా! జయప్రకాష్ గంజికుంట వారి ఆధ్వర్యంలో. కృపామయమినిస్ట్రీస్. సహదాసులు :యల్. పాపారావు. ఆర్. భాను కిరణ్ నాయక్. వీరి అధ్యక్షత.లో. పల్నాడు జిల్లా మాచవరం మండలం సింగరాయపాలెం తండా గ్రామం లో. కృపామయ ప్రార్ధన మందిరం. వార్షికోత్సవ వేడుకలు. దేవుని నామమునకు మహిమ కరముగా జరిగినవి. ఈ కార్యక్రమంలో. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. ఏపీ స్టేట్ ట్రెజరర్. రెవ: కూనాల మోజెష్. ( బ్రాహ్మణపల్లి. రాజుపాలెం మండలం)పాల్గొని దైవ వాక్య సందేశం అందించారు. మరియు.ఈ కార్యక్రమంలో. కృపామయ మినిస్ట్రీస్.సహదాసులు:యల్. పాపారావు. ఆర్. భాను కిరణ్ నాయక్. అందరిని వర్షిప్. లో.ఉజ్జీవంగా. నడిపించారు. అలాగే. కృపామయ మినిస్ట్రీస్. వ్యవస్థాపకులు. సంఘ కాపరి. దైవజనులు. బిషప్:డా! జయప్రకాష్ గంజికుంట. ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. పిడుగురాళ్ల. ఎ. పి ఇండియా. మరియు. గౌరవ పెద్దలు. క్రొత్త గణేష్ ని పాడు మాజీ సర్పంచ్. చల్లగుండ్ల నరసింహారావు(చిన్నా ) గూడూరి వెంకటేశ్వర్లు. సంఘ పెద్దలు. కొల్లి వెంకటేశ్వర్లు. మాళవత్ బిక్షాలు నాయక్. మాళవత్ శ్రీను నాయక్. రవి నాయక్. మందిర వార్షికోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ శు భాలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో. కృపామయ మినిస్ట్రీస్. యూత్.శ్రీరాం ప్రసాద్. స్వామి నాయక్ దుర్గా నాయక్. నాగమల్లు.ఆడపు కార్తీక్. కె. మధు. గోపి. చిల్డ్రన్.ప్రభు కుమార్ ప్రసన్న భాయ్. మరియు పరిచారకులు.సంఘస్తులు పాల్గొన్నారు. దేవునికి మహిమకరముగా ఈ కార్యక్రమం జరిగినది.

## గర్భవతిని చేయండి.. రూ.10 లక్షలతో పాటు జాబ్

**క్రైమ్ కౌంటర్ న్యూస్):**మహిళను గర్భవతిని చేస్తే రూ.10 లక్షలు, చౌకగా రుణాలు, ఉద్యోగం కూడా ఇస్తామంటూ ఏకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. ఇంకేముంది, చౌకగా వస్తుందంటే ఫినాయిల్ కూడా వదలని జనాలు ఈ పోస్ట్ చూసి ముందు, వెనకా ఆలోచించకుండా పోలోమంటూ వెళ్లి భారీగా నష్టపోయారు. ఆ తర్వాత మోసపోయామని గ్రహించి పోలీసులను ఆశ్రయించారు. రంగంలోకి దిగిన పోలీసులు.. ఈ స్కామ్ వెనుక ఉన్న ముఠాను అదుపులోకి తీసుకున్నారు.

ఇలాంటి ఆన్‌లైన్ మోసాల గురించి ఎంత చెప్పినా, ఎన్ని రకాలుగా ప్రజలకు అవగాహన కల్పించినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోతుంది. రోజురోజుకు ఇలాంటి కేటుగాళ్లు పెరుగుతున్నారు, బాధితుల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. ఇప్పుడీ సంఘటన చూస్తే అదే నిజం అనిపిస్తుంది. ఈ స్కామ్ బిహార్‌లో వెలుగు చూసింది.

పిల్లలు లేని మహిళలను గర్భవతిని చేస్తే బహుమతులు ఇస్తామని, చౌకగా రుణాలు ఇప్పిస్తామని, ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి అమాయకులను మోసం చేస్తున్న ఒక ముఠాను బీహార్‌లోని నవాడా సైబర్ పోలీసులు పట్టుకున్నారు. మహిళను గర్భవతిని చేస్తే రూ. 10 లక్షల వరకు బహుమతి -- ఇలా మొదలైంది. 'ఆల్ ఇండియా ప్రెగ్నెంట్ జాబ్ల పేరుతో సోషల్ మీడియాలో ఆన్‌లైన్ ప్రకటనలు పెట్టారు. మగవాళ్లకు ఉచిత సెక్స్, డబ్బు ఆశ చూపించి మోసం చేశారు. సెక్స్, డబ్బు వస్తుందని ఆశపడి, ముందుగా కొంత డబ్బు కట్టారు. అప్పుడే తాము మోసపోయామని వారికి అర్థమైంది.

ఈ స్కామ్‌లో కీలక సూత్రధారి అయిన నవాడాకు చెందిన రంజన్ కుమార్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ నేరాలకు పాల్పడిన ఒక మైనర్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. వినడానికి వింతగా అనిపించినా, 'ఆల్ ఇండియా ప్రెగ్నెంట్ జాబ్ల అనేది నిజంగానే జరిగిన మోసం. ఉద్యోగం, లోన్ ఆఫర్ల పేరుతో అమాయకులను మోసం చేశారు. 'ప్లేబాయ్ సర్వీస్ల వంటి తప్పుదోవ పట్టించే పేర్లతో, 'ధని ఫైనాన్స్ల, 'ఎస్‌బీఐ చౌక లోన్లు' వంటి వాటి పేర్లు చెప్పి.. చౌకగా రుణాలు ఇప్పిస్తామని చెప్పారు. ఈ పదాలతో నకిలీ ప్రకటనలు ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో పెట్టి బాధితులను ఆకర్షించారు. పిల్లలు లేని మహిళలను గర్భవతిని చేస్తే రూ. 10 లక్షలు ఇస్తామని మగవాళ్లకు ఆశ చూపించారు. ఒకవేళ గర్భవతి కాకపోయినా సగం డబ్బు ఇస్తామని చెప్పారు. బాధితులకు ఆడ మోడల్స్ ఫోటోలు పంపి, ఉచిత సెక్స్ ఆఫర్ ఇచ్చి ఆకర్షించారు. అయితే ఈ ఆఫర్ వర్తించాలంటే.. ముందుగా రిజిస్ట్రేషన్ ఫీజు, హెూటల్ ఖర్చులు అంటూ కొంత డబ్బు కట్టాలని బాధితులను అడిగారు. ఫ్రీగా రూ.10 లక్షలు.. పైగా శృంగారం ఆఫర్ ప్రకటించడంతో.. వెనకా ముందు ఆలోచించకుండా.. నిందితులు చెప్పిన మాటలు నమ్మి భారీగా చెల్లించుకున్నారు. కట్ చేస్తే.. సుఖపడుతూ లక్షల్లో సంపాదించవచ్చనే అత్యాశతో.. చాలామంది వారు పొదుపు చేసిన డబ్బు మాత్రమే కాక అప్పులు చేసి నిందితులకు సమర్పించుకున్నారు. తీరా మోసపోయామని తెలిసినా.. కొందరు పరువు పోతుందనే ఉద్దేశంతో పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. అయితే కొందరు బాధితులు ధైర్యం చేసి పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఈ ముఠా కోసం రంగంలోకి దిగారు. ఈ క్రమంలోనే నవాడాకు చెందిన రంజన్ కుమార్ అనే వ్యక్తిని ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం (ాఖ) అరెస్టు చేసింది. ఈ కేసులో ఒక మైనర్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. మోసానికి ఉపయోగించిన నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అభిలాష్ ధీమాన్ తెలిపారు.

# సినిమా



## తాత చనిపోయే ముందు చివరిగా నాతో ఏం మాట్లాడారంటే..?

గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో.. జూనియర్ ఎన్టీఆర్ తన తాత, దివంగత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావును తొలిసారి కలిసిన సందర్భం, ఆ తర్వాత వారి మధ్య ఏర్పడిన సన్నిహిత అనుబంధం, ఎన్టీఆర్ చివరి మాటలు తన జీవితాన్ని ఎలా ప్రభావితం చేశాయో వివరించారు. జూనియర్ ఎన్టీఆర్ తాను చిన్నతనంలో సీనియర్ ఎన్టీఆర్‌ను కలవడానికి వెళ్లినప్పుడు ఆ వాతావరణం ఆధ్యాత్మికతతో నిండి ఉందని తెలిపారు. ఒక గదిలోకి తొంగి చూడగా, కాషాయ వస్త్రాల్లో ఆ మహానుభావుడు కింద కూర్చుని కనిపించారని, “రండి” అని పిలవగానే పూనకం వచ్చినట్లుగా వెళ్లి ఆయన ముందు కూర్చున్నానని జూనియర్ ఎన్టీఆర్ చెప్పారు. అప్పుడు సీనియర్ ఎన్టీఆర్ “వాట్ ఈజ్ యువర్ నేమ్?” అని అడగగా, తాను “మై నేమ్ ఈజ్ తారక్ రాము అని బదులిచ్చానని పేర్కొన్నారు. తన నాయనమ్మ బసవరామతారకం పేరుతో కలిసి వస్తుందని తారక్ రామ్ అని పెట్టారని వివరించారు. అప్పుడు సీనియర్ ఎన్టీఆర్ హరికృష్ణను పిలిచి, “అబ్బాయి పేరు నందమూరి తారక రామారావు కింద మార్చండి” అని సూచించారని గుర్తుచేసుకున్నారు. ఆ పేరు మార్పుతోనే తన జీవితంలో ఒక కొత్త అధ్యాయం మొదలైందని ఆయన అన్నారు. ఆ రోజు నుంచి సీనియర్ ఎన్టీఆర్ తనను వదల్లేదని, దాదాపు ఒక సంవత్సరం పాటు ఆయనతోనే గడిపానని జూనియర్ ఎన్టీఆర్ తెలిపారు. ఉదయాన్నే నాలుగు గంటలకు సీనియర్ ఎన్టీఆర్ వద్దకు వెళ్లి, ఆయనతో బ్రేక్‌ఫాస్ట్, లంచ్ చేస్తూ, ఎప్పుడు ఇంటికి తిరిగి వస్తానో తెలిసేది కాదని చెప్పారు. సీనియర్ ఎన్టీఆర్ తనను ఒక బంగారంలా, అమూల్యమైన రత్నంలా చూసుకున్నారని.. ఆ సమయంలో ఆయనతో ప్రత్యేక అనుబంధం ఉండేదని ఆయన పంచుకున్నారు. ఆయనతో గడిపిన ప్రతి క్షణంలోనూ తామిద్దరమే ఉన్నామని, మూడో వ్యక్తి లేడని జూనియర్ ఎన్టీఆర్ అన్నారు.

సీనియర్ ఎన్టీఆర్ తనను బ్రహ్మర్షి విశ్వామిత్ర హిందీ వెర్షన్ షూటింగ్‌కు తీసుకెళ్లి, అందులో భరతుడిగా వేషం వేయించారని జూనియర్ ఎన్టీఆర్ పేర్కొన్నారు. ఆయన దర్శకత్వంలో నటించే అవకాశం దక్కడం తన అదృష్టంగా భావించానని చెప్పారు. షూటింగ్ సమయంలో సీనియర్ ఎన్టీఆర్ శాఖాహారం మాత్రమే తీసుకునేవారని, రాత్రి 7 గంటలకల్లా పడుకునేవారని తెలిపారు. అయితే, తాను మాంసాహారం అలవాటు ఉన్నందున, తన తల్లి రోజు మాంసాహార భోజనం పంపేవారని, దానిని తినడానికి రాత్రి ఎనిమిదిన్నరకు ఆయన పక్కన పడుకున్న తనను లేపేవారని వివరించారు. ఉదయాన్నే సీనియర్ ఎన్టీఆర్‌కు మసాజ్ చేసే వ్యక్తి, తర్వాత తనకూ మసాజ్ చేసి, మీగడతో స్నానం చేయించేవారని గుర్తుచేసుకున్నారు. తర్వాత, సీనియర్ ఎన్టీఆర్ తన తల్లిని పిలిపించి, ఆమె చేతి వంట రుచి చూసిన తర్వాత, రోజు ఆమె చేత క్యారేజీ తెప్పించుకునేవారని జూనియర్ ఎన్టీఆర్ తెలిపారు.

సీనియర్ ఎన్టీఆర్ చివరి రోజుల్లో తన తల్లిని పిలిపించి.. “ఇంత కాలం దూరమున్నాము, దాని గురించి పట్టించుకోకండి. నా వంశోద్ధారకుడు నీ కడుపున పుట్టాడు. నా అంతటి వాడిగా అతన్ని తీర్చిదిద్దడంలో నీ వంతు బాధ్యత నువ్వు నిర్వర్తించు అమ్మ, నా వంతు బాధ్యత నేను నిర్వర్తిస్తాను” అని అన్నారని జూనియర్ ఎన్టీఆర్ వివరించారు.





## ఓరీ దేవుడో వీళ్లకు జామకాయ వెరీ డేంజర్..!

జామపండులో విటమిన్ సి, డైటరీ ఫైబర్, పొటాషియంతో పాటు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. దీని వలన రోగ నిరోధక శక్తిపెరుగుతుంది, జీర్ణశక్తి కూడా పెరుగుతుంది. జామపండులో నారింజ పండుకంటే అధికంగా విటమిన్ సి ఉంటుంది. దీని వలన ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గుతుంది, ఇమ్యూనిటీ పెరుగుతుంది. జామపండులో ఎన్నో పోషకాలు ఉన్నప్పటికీ కొందరు వీటిని తినకపోవడం మంచిది. దీని వలన వారిలో పలు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

కడుపు ఉబ్బరంతో బాధపడే వారు జామకాయలు తినకపోవడం మంచిది. ఇందులో ఫ్రక్టోజ్, విటమిన్ సి సమృద్ధిగా ఉండటం వలన కడుపు ఉబ్బరం పెరిగే అవకాశం ఉంది. గ్లైసిమిక్ ఇండెక్స్ గ్లూకోజ్‌లో తక్కువగా ఉండటం వలన డయాబెటిస్ రోగులు వీటిని తినవచ్చని చెబుతుంటారు. అయితే డయాబెటిస్‌తో బాధపడేవారు ఎక్కువ మోతాదులో జామకాయలు తినకపోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. జామకాయలో కరిగే ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. దీని వలన జీర్ణశక్తి పెరుగుతుంది, మలబద్ధకం తగ్గుతుంది. ఇర్రిటేటబుల్ బౌల్ సిండ్రోమ్ (×దీూ) సమస్యతో బాధపడేవారు జామకాయలు తినకపోవడం మంచిది. జామపండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన మూత్రపిండాలు శరీరం నుండి అదనపు పొటాషియంను సులభంగా తొలగిస్తాయి. కానీ మూత్రపిండాల పనితీరు బలహీనంగా ఉన్నవారికి లేదా మూత్రపిండాల డయాలసిస్‌లో ఉన్నవారికి, అదనపు పొటాషియం హానికరం కావచ్చు. అలాంటి సందర్భాలలో, జామపండ్లను పరిమిత పరిమాణంలో తినడం లేదా వాటిని పూర్తిగా నివారించడం మంచిది.

అలాగే, జామకాయ గట్టిగా ఉంటుంది. కాబట్టి, పచ్చి జామకాయను నమలడం వల్ల దంతాలపై ఒత్తిడి పెరుగుతుంది. బలహీనమైన దంతాలు, దంత సమస్యలు లేదా చిగుళ్ల సమస్యలు ఉన్నవారు జామకాయను నమలేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. జామకాయ గింజలు దంతాలలో కూడా పేరుకుపోయి అసౌకర్యాన్ని కలిగిస్తాయి. అలాగే, కొంతమందికి జామపండు అలెర్జీ ఉండవచ్చు. దురద, దద్దుర్లు, వాపు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే జామ తినడం మానేసి వైద్యుడిని సంప్రదించండి. జామపండు శరీరాన్ని చల్లబరుస్తుంది. కాబట్టి, మీకు జలుబు లేదా గొంతు నొప్పి ఉంటే జామ తినడం మానుకోవాలి. ఇది పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు.



## మొలకలా మజాకా..?

ఒక్క మాటలో చెప్పాలంటే, మొలకలు పోషకాలకు నిలయాలు. అవి అన్ని అవసరమైన పోషకాలతో నిండి ఉంటాయి. ఉదయం మొలకలు తినడం మీ రోజును ప్రారంభించడానికి ఆరోగ్యకరమైన మార్గాలలో ఒకటిగా పరిగణిస్తారు. వాటిలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి.ప్రకారం , మొలకలలో విటమిన్ సి, విటమిన్ ఎ, బి-కాంప్లెక్స్ విటమిన్లు, ఫోలిక్ యాసిడ్, ఐరన్, కాల్షియం, పొటాషియం, అధిక ఫైబర్ ఉంటాయి. మొలకెత్తిన గింజలు రోజు ఉదయాన్నే తీసుకోవడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ప్లాంట్ బేస్డ్ ప్రోటీన్, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఉదయాన్నే మొలకెత్తిన గింజలు తినడం వలన ఆకలి నియంత్రణలో ఉంటుంది. మొలకెత్తిన గింజల్లో విటమిన్స్, మినరల్స్ మరియు యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. దీని వలన ఎనర్జీగా ఉంటారు, ఇమ్యూనిటీ పెరుగుతుంది. జీర్ణశక్తి పెరిగి, గట్ హెల్త్ కూడా మెరుగవుతుంది.

ఉదయాన్నే మొలకెత్తిన గింజలు తినడం వలన కడుపు తేలికగా అనిపిస్తుంది, ఆకలి నియంత్రణలో ఉంటుంది. వాటిలో ఉండే ఫైబర్ కంటెంట్ ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. బరువు నిర్వహణకు సహాయపడుతుంది. ఇది పోషకాల శోషణను మెరుగుపరుస్తుంది. ఉబ్బరం లేదా అజీర్ణాన్ని తగ్గిస్తుంది. మొలకెత్తిన గింజల్లో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వలన రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.అంతేకాదు..ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడం ద్వారా, మొలకలు వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదింపజేయడంలో సహాయపడతాయి. మీ చర్మాన్ని యవ్వనంగా, ప్రకాశవంతంగా ఉంచుతాయి. మొలకలలోని సల్ఫోరాఫేన్ వంటి యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడం ద్వారా కొన్ని రకాల క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయని తేలింది. మొలకలు తినడం వల్ల రోగనిరోధక శక్తి కూడా బలపడుతుంది. మీ శరీరం ఇన్ఫెక్షన్లు, వ్యాధులతో మరింత సమర్థవంతంగా పోరాడటానికి వీలు కల్పిస్తుంది. మొలకలలో కేలరీలు తక్కువగా ఉంటాయి. మొలకలలోని విటమిన్లు, ఖనిజాలు జీవక్రియను పెంచడంలో సహాయపడతాయి. శరీరం కేలరీలను మరింత సమర్థవంతంగా బర్న్ చేయడంలో సహాయపడుతుంది.

## 50 బంతుల్లోనే 96 పరుగులు..

అండర్-19 వరల్డ్ కప్ 2026 ప్రారంభానికి ముందే టీమిండియా కుర్రాళ్లు మైదానంలో నిప్పులు చెరుగుతున్నారు. ముఖ్యంగా 14 ఏళ్ల టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షిస్తున్నాడు. జనవరి 15 నుంచి జింబాబ్వే, నమీబియా వేదికలుగా మెగా టోర్నీ మొదలుకానుండగా, శనివారం (జనవరి 10) జరిగిన వార్మప్ మ్యాచ్‌లో వైభవ్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. స్కాట్లాండ్ బౌలర్లను ఉతికి ఆరేస్తూ టీమిండియా పవరేంటో చూపించాడు. సెంచరీకి కేవలం ఒకే ఒక్క షాట్ దూరంలో అవుట్ అయి అభిమానుల మనసు ముక్కలు చేసినా, అతను ఆడిన ఇన్నింగ్స్ మాత్రం అద్భుతం.స్కాట్లాండ్‌తో జరిగిన ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. ప్రత్యర్థి బౌలర్ ఎవరు అన్నది చూడకుండా బంతి దొరికితే చాలు బౌండరీ అవతలికి పంపడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. కేవలం 27 బంతుల్లోనే తన అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్న వైభవ్, ఆ తర్వాత మరింత ఉగ్రరూపం దాల్చాడు. మైదానం నలుమూలలా 9 ఫోర్లు, 7 భారీ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. కేవలం 50 బంతుల్లోనే 96 పరుగులు సాధించి సెంచరీకి చేరువయ్యాడు. కానీ దురదృష్టవశాత్తూ మరో నాలుగు పరుగులు చేస్తే వంద మార్కు చేరుకుంటాడనగా అవుట్ అయ్యాడు. కేవలం ఒకే ఒక ఫోర్ కొట్టి ఉంటే వరల్డ్ కప్ ముందు వైభవ్ ఖాతాలో మరో సెంచరీ చేరేది.

వైభవ్ సూర్యవంశీకి ఇది వరుసగా మూడో 50 ప్లస్ స్కోరు కావడం విశేషం. ఇటీవల సౌతాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో 68 పరుగులు, 127 పరుగులతో చెలరేగిన వైభవ్, ఇప్పుడు స్కాట్లాండ్‌పై 96 పరుగులు చేసి హ్యాట్రిక్ సాధించాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ వంటి అగ్రశ్రేణి జట్ల బౌలర్లనే భయపెట్టిన ఈ 14 ఏళ్ల ఎడమచేతి వాటం బ్యాటర్, ఇప్పుడు వరల్డ్ కప్‌లో భారత్ తరపున అత్యంత కీలక ఆటగాడిగా మారబోతున్నాడు. జనవరి 15న అమెరికాతో జరగబోయే తొలి మ్యాచ్‌లో కూడా వైభవ్ ఇదే తరహాలో విధ్వంసం సృష్టించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

ఈ మ్యాచ్ ద్వారా గాయాల నుంచి కోలుకున్న టీమ్ కెప్టెన్ ఆయుష్ మ్హాత్రే, వైస్ కెప్టెన్ విహాన్ మల్హోత్రా జట్టులోకి తిరిగి వచ్చారు. దక్షిణాఫ్రికా సిరీస్‌కు దూరమైన వీరు, వార్మప్ మ్యాచ్‌లో మంచి టచ్‌లో కనిపించారు. కెప్టెన్ ఆయుష్ 19 బంతుల్లో 22 పరుగులు చేసి వేగంగా ఇన్నింగ్స్ మొదలుపెట్టగా, వైస్ కెప్టెన్ విహాన్ మల్హోత్రా నిలకడగా ఆడి 77 పరుగులతో ఆకట్టుకున్నాడు. వైభవ్ మరియు విహాన్ జోడీ రాణించడంతో స్కాట్లాండ్ ముందు టీమిండియా భారీ స్కోరును ఉంచగలిగింది. ఈ కుర్రాళ్ల ఫామ్ చూస్తుంటే 2026 అండర్-19 వరల్డ్ కప్ భారత్ ఖాతాలోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది.



## 30 బంతుల్లోనే ప్రత్యర్థులకు చుక్కలు

మహిళా క్రికెట్ ప్రపంచంలో ఒక కొత్త స్టార్ ఉదయించింది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ రెండో మ్యాచ్‌లో యూపీ వారియర్స్‌తో జరిగిన పోరులో గుజరాత్ జెయింట్స్ యువ సంచలనం అనుష్క శర్మ తన బ్యాట్‌తో గర్జించింది. తొలి మ్యాచ్‌లోనే ఏమాత్రం బెదురు లేకుండా ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడిన ఈ 22 ఏళ్ల కుట్టి, స్టేడియాన్ని హోరెత్తించింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న యూపీ వారియర్స్ నిర్ణయం తప్పని నిరూపిస్తూ, గుజరాత్ బ్యాటర్లు పరుగుల వరద పారించారు. ముఖ్యంగా అనుష్క శర్మ ఇన్నింగ్స్ ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఈ ఆల్‌రౌండర్, మూడో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి గ్రౌండ్ నలుమూలలా షాట్లు ఆడింది. కేవలం 30 బంతుల్లోనే 44 పరుగులు సాధించి డెబ్యూ మ్యాచ్‌ను చిరస్మరణీయం చేసుకుంది. ఇందులో ఏకంగా 7 ఫోర్లు ఉన్నాయి. ఆమె స్ట్రైక్ రేట్ 146.66గా ఉండటం విశేషం. స్టార్ ప్లేయర్ యాష్ గార్డ్‌నర్‌తో కలిసి మూడో వికెట్‌కు ఏకంగా 103 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, గుజరాత్ జట్టు స్కోరును 200 దాటించడంలో కీలక పాత్ర పోషించింది. అనుష్క మెరుపు ఇన్నింగ్స్ పుణ్యమా అని గుజరాత్ జెయింట్స్ నిర్ణీత ఓవర్లలో 207 పరుగుల భారీ స్కోరు సాధించింది.మెగా వేలంలో అనుష్క శర్మ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జెయింట్స్ మధ్య హోరాహోరీ పోరు జరిగింది. చివరికి 45 లక్షల రూపాయలకు గుజరాత్ జెయింట్స్ ఆమెను సొంతం చేసుకుంది. తన బేస్ ప్రైస్ కంటే 4.5 రెట్లు ఎక్కువ ధర పలికిన అనుష్క, తనపై యాజమాన్యం పెట్టుకున్న నమ్మకాన్ని మొదటి మ్యాచ్‌లోనే నిలబెట్టుకుంది. అండర్-19 లెవల్ నుంచే తన ఆటతీరుతో అందరి దృష్టిని ఆకర్షించిన ఈమె, ఇప్పుడు పెద్దల లీగ్‌లోనూ తన సత్తా చాటుతోంది. అనుష్క శర్మ కేవలం డబ్ల్యూపీఎల్‌లో మాత్రమే కాదు.. దేశవాళీ క్రికెట్‌లోనూ అదరగొడుతోంది. ఇటీవల జరిగిన సీనియర్ మహిళల ఇంటర్ జోనల్ ట్రోఫీలో సెంట్రల్ జోన్ తరపున ఆడి 155 పరుగులు చేయడమే కాకుండా 7 వికెట్లు కూడా పడగొట్టింది. అలాగే సీనియర్ టీ20 ట్రోఫీలో మధ్యప్రదేశ్ తరపున 207 పరుగులు చేసి సెలెక్టర్ల దృష్టిలో పడింది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ రాణించగల సామర్థ్యం ఉండటంతో ఆమె భారత మహిళా జట్టులోనూ త్వరలోనే చోటు దక్కించుకునే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.